WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-2-2025



## గణితం, ఆంగ్లం బోధించడానికి ఉద్దీపకం బుక్స్ ఉపయోగించాలి



05

### ఐటీడీఏపీఓ రాహుల్

గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్‌ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.

## చిరకాల స్వప్నం సాకారం

- వైరాలో యుద్ధ ప్రాతిపదికన 100 పడకల హాస్పిటల్
- మెరుగైన వైద్యం దిశగా భారీ ముందడుగు!
- వైరా ప్రజలకు త్వరలో అత్యాధునిక వైద్య సదుపాయాలు
- హాస్పిటల్ పనుల పరిశీలన
- ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కీలక ఆదేశాలు

06








03

# శ్రీ చైతన్యలో ఓ విద్యార్థిని కన్నీటి గాథ

## చదువు ఒత్తిడికి బలైన నందిని

- విద్యార్థులపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి
- చదువుకోసం పంపితే శవమై వచ్చింది!
- తల్లిదండ్రుల గుండెలు పగిలేలా రోదన
- విద్యార్థి సంఘాల ఆందోళన
- ర్యాంకుల యంత్రం చేతిలో పిల్లల బలి
- సమాజం మేల్కొనాల్సిన సమయం వచ్చింది



ఖమ్మం, మహా

“పదిహేడేళ్ల ఓ అమ్మాయి జీవితాన్ని సమాప్తం చేసుకోవడం కేవలం ఒక కుటుంబం గుండె పగిలే వార్త కాదు, సమాజం కళ్ళు తెరవాల్సిన ఘోర ఘటన. తల్లిదండ్రులు ఆశలతో కళాశాలకు పంపిన కుమార్తె, నిప్ప్రాణంగా తిరిగి రావడం ఎంతటి విషాదం? చదువులు, ర్యాంకులు, ఫీజులు, ఒత్తిడులుఈ అంశాల్లో ఏదో ఒకటి ఆమె ప్రాణాలు తీసుకుట్టు కనిపిస్తోంది. నందిని మృతితో విద్యా విధానంపై తిరిగి ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

## ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం..
- పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫర
- పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్
- బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ
- తరలించేందుకు ప్రణాళిక సిద్ధం
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

07



మహా పత్రిక
ANN తెలుగు



# ఏజెన్సీ ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలి

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

ఇల్లందు,మహా: ఏజెన్సీ ప్రజల సమస్యల పరిష్కారంలో పోలీస్ అధికారులు నిత్య అందుబాటులో ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు కోరారు. ఇల్లందు సబ్ డివిజన్లోని ఆళ్లపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం సందర్శించారు.ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న పోలీసు అధికారులను అక్కడ ప్రజల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని అధికారులకు సూచించారు.సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేస్తూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు.అదేవిధంగా నిషేధిత మావోయిస్టుల కదిలికలపై కూడా ఎప్పటికప్పుడు సమాచారం సేకరించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.రాబోయే ఎన్నికల దృష్ట్యా కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.అనంతరం పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను,టేకులపల్లి సీఐ సురేష్,ఎస్సై రతీష్ , టిఎస్ఎస్పీ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్య ద్వారా మెరుగైన సమాజం ఉత్పత్తి అవుతుంది

కామేపల్లి ఫిబ్రవరి 20 (మహా ): విద్యార్థులు తమ జీవిత విధానంలో విద్య అభ్యసించడం ద్వారా మెరుగైన సమాజం తయారవుతుందని జి సి డి ఓ తులసి. మండల విద్యాధికారి వెంకట్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని పాత లింగాల గ్రామంలో కస్తూర్బా పాఠశాల లో పదవ తరగతి ఇంటర్మీడియట్ విద్యార్థుల వీడ్కోలు ఉత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకోవడం ద్వారా ఉద్యోగాల సంపాదించి తమ జీవితం లో కుటుంబంలో వెలుగులు నింపాలని సూచించారు విద్యలో పోటీ పడడం ద్వారా సమాజంలో పోటీకి నిలబడతారని సమాజంలో మంచి పేరు రావడం వల్ల మనకు ఆనందాన్ని కలిగిస్తుందని తెలిపారు ఉన్నత తరగతులకు వెళుతూ ఇంకా



విద్యను మెరుగుపరుచుకోవాలని కోరారు విద్య ద్వారా మంచి ప్రవర్తన నడవడిక కలిగి ఉంటారని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి స్వాతి ఉపాధ్యాయులు జ్యోతి కవిత పార్వతి మంగమ్మ శిరోమణి రజిత జమున పి జి సి ఆర్ టీ లు రమాదేవి సులోచన సుమలత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలి

నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా: మండల వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పార్టీ శ్రేణులు నిరంతర అధ్యయనం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తూ పోరాటాలను ఉధృతం చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ళ సత్యనారాయణ భవనంలో రెడ్ బుక్స్ డే సందర్భంగా పగిడికత్తుల నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన మండల స్థాయి చర్చ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ(ఎం) 24వ జాతీయ మహాసభ తమిళనాడు రాష్ట్రంలోని మదురై పట్టణంలో జరుగుతుందని ఈ సందర్భంగా రూపొందించిన మహాసభ రాజకీయ ముసాయిదా తీర్మానంపై ప్రతి కార్యకర్త సంపూర్ణమైన అవగాహనతో ముందుకు సాగాలన్నారు.



# దివ్యాంగ బాలల ఉజ్వల భవిష్యత్‌కు భవిత కేంద్రాలు తోడ్పాటు

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం , ఫిబ్రవరి 21 మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లానందు కొత్తగూడెం రైటర్ బస్తీలోని ప్రత్యేక అవసరాలు గల పిల్లల వనరుల (భవిత ) కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సందర్శించారు. అన్ని రకాల వైకల్యాల గల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి భవిత సిబ్బందిని అడిగి తెలుసుకోవడం తెలుసుకున్నారు. స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, ఆడియాలజిస్ట్ అవసరాన్ని, జిల్లాలో నిర్వహిస్తున్న సమ్మిళిత విద్యా విధానం గురించి ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ యస్. కె. సైదులు కలెక్టర్ కు వివరించారు. భవిత పాఠశాల ఆవరణలో గల పాత భవన నిర్మాణాన్ని తొలగించి వారికి ఆట స్థలం ఏర్పాటు అయ్యేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. తదుపరి పాల్వంచ భవిత కేంద్రాన్ని కూడా ఈ సందర్బంగా సందర్శించి దివ్యాంగ పిల్లలతో ఇంటరాక్ట్ అయి పిల్లల ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా అబ్దుల్ అజీజ్ అనే విద్యార్థి భవిత కేంద్రం లో అందించిన ఫిజియో థెరపి ద్వారా, మంచానికి పరిమితం అయిన స్థితి నుండి స్వయంగా నిలబడి, నడవగలిగే స్థితికి వచ్చిన విద్యార్థి యొక్క సక్సెస్ స్టోరీని స్వయంగా విని కలెక్టర్ సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఐ.టి ఐ చదువుతున్న అబ్దుల్ అజీజ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కేంద్రాన్ని సందర్శించడం జరిగిందని, దివ్యాంగ పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల భవిష్యత్తుకు సంబంధించి చర్చించడం జరిగిందన్నారు. పిల్లలు దేవుడిచ్చిన వరంగా భావించాలని, వారి నైపుణ్యాలను తీర్చిదిద్ది, స్పెషల్ స్కూల్ నుంచి నార్మల్ స్కూల్ కు మెయిన్ స్ట్రీమ్ చేయడానికి ఇక్కడున్న సిబ్బంది కృషి చేస్తున్నారని, ప్రత్యేక అవసరాల పిల్లలకు కావలసిన ఉపకరణాల గురించి, వారి భవిష్యత్తును తీర్చిదిద్దడానికి కావాల్సిన సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న కాలంలో దివ్యాంగ పిల్లలకు సమ్మిళిత విద్యను భవిత కేంద్రాల ద్వారా పూర్తి స్థాయిలో అందించేందుకు చేపట్టవలసిన కార్యకలాపాలపై పక్కా ప్రణాళిక ను రూపొందించి దివ్యాంగ పిల్లలకు మంచి భవిష్యత్ ను అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి , సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ యస్. కె. సైదులు, మండల విద్యాధికారి శ్రీరామ్మూర్తి, రిసోర్స్ పర్సన్ లు శ్రీరామ్, కనక దుర్గా, అరుణ కుమారి, అనిత తదితరులు పాల్గొన్నారు.

# మాతృ భాష కన్న తల్లితో సమానం




మహా భద్రాచలం: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆవరణలో ఘనంగా మాతృభాషా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్లైన మాగంటి శ్రీనివాస వరప్రసాద్, మాగంటి రమేష్ బాబు లు మాట్లాడుతూ మాతృ భాషను కన్నతల్లి వలె గౌరవించాలని కోరారు. ప్రపంచంలో రోజురోజుకీ ఎన్నో భాషలు కనుమరుగవుతున్న నేపథ్యంలో మన మాతృ భాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అన్ని భాషలలో కెల్లా తెలుగు భాషకు ప్రత్యేక గుర్తింపు ఉన్నదని, మన భాషలో సంస్కృతి సంప్రదాయాలు కనిపిస్తాయని అన్నారు. తెలుగు భాష పరిరక్షణ కోసం ఎంతోమంది పండితులు విద్యావంతులు మేధావులు అనేక రకాలుగా కృషి చేసిన ఫలితంగానే ప్రపంచం భాషలలో తెలుగు భాషకు ప్రత్యేక స్థానం దక్కిందని స్పష్టం చేశారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల వ్యవస్థాపకులు మాగంటి సూర్యం జీవించిన కాలంలో తెలుగు భాష కవులను కళాకారులను అనేక సందర్భాలలో గుర్తించి సన్మానించి గౌరవించే వారిని అన్నారు. తెలుగు భాష ప్రాముఖ్యతను తెలిపే విధంగా గతంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో అనేక కవి సమ్మేళనాలు నిర్వహించి మాతృభాష యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలిసే విధంగా కృషి చేశామని స్పష్టం చేశారు.

# తోటమల్ల నియామకం పట్ల హర్షం

చర్ల, ఫిబ్రవరి 21,మహా : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ మాల మహానాడు అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని నియమించడంతో మాల మహానాడు జిల్లాలో బలమైన శక్తిగా మారనున్నదని మాల మహానాడు మండల అధ్యక్షులు తోటమల్ల గోపాలరావు అన్నారు.జాతీయ మాల మహానాడు జిల్లా నూతన అధ్యక్షులుగా తోటమల్ల రమణ మూర్తి ని రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్ బుధవారం నియమించిన విషయం పాఠకులకు విధితమే.ఈ నేపథ్యంలో ఆయన నియామకాన్ని హర్షిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని మాల మహానాడు కార్యాలయంలో మాల మహానాడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మండల అధ్యక్షులు గోపాలరావు మాట్లాడుతూ రమణమూర్తి నియామకంతో జిల్లాలో మాల మహానాడు బలమైన శక్తిగా మారనున్నదని జోస్యం చెప్పారు.ఆయన నియామకానికి కృషి చేసిన వ్యవస్థాపక అధ్యక్షులు అద్దంకి దయాకర్, రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, జిల్లా ఇన్ ఛార్జ్ అశోద భాస్కర్, రాష్ట్ర పొలిటి బ్యూరో సభ్యులు చిట్టిమల్ల సమ్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎస్సీ వర్గీకరణ పై వివిధ రాజకీయ పార్టీలు అనుసరిస్తున్న విధానాలను తప్పుపట్టారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తడికల లాలయ్య, భద్రాచలం నియోజకవర్గం నాయకులు తోటమల్ల విజయరావు, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ బోళ్ల వినోద్, నాయకులు కుప్పా నిరంజన్, దొడ్డా వెంకటేశ్వర్లు, చింతల నాగేంద్ర, మంచాల చంటి పాల్గొన్నారు.



FOLLOW: @ANNTELUGU
22-2-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు

# ర్యాంకుల యంత్రం చేతిలో పిల్లల బలి

## శ్రీ చైతన్యలో ఓ విద్యార్థిని కన్నీటి గాథ

- చదువు ఒత్తిడికి బలైన నందిని.. విద్యార్థులపై పెరుగుతున్న మానసిక ఒత్తిడి
- "చదువుకోసం పంపితే శవమై వచ్చింది!"... తల్లిదండ్రుల గుండెలు పగిలేలా రోదన
- విద్యార్థి సంఘాల ఆందోళన ... సమాజం మేల్కొనాల్సిన సమయం వచ్చింది






### పసిప్రాయం - విరిచేసిన ఆశలు

యోగ నందిని స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా, యటపాక మండలంకు చెందిన యోగ నందిని (17) ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం చదువుతోంది. కాలేజీ హాస్టల్ గదిలో ఆమె ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకోవడం అందరినీ షాక్‌కు గురిచేసింది. ఉదయం 6:30 గంటలకు తోటి విద్యార్థులు గమనించి సిబ్బందికి తెలియజేశారు. ఆమెను వెంటనే ప్రభుత్వ దవాఖానకు తరలించగా, అప్పటికే ఆమె మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు.

### న్యాయం కోసం పోరాటం

నందిని మృతిపై విద్యార్థి సంఘాలు కాలేజీ యాజమాన్యాన్ని ఉద్దేశించి తీవ్రమైన ఆరోపణలు చేశాయి. "విద్యార్థులపై అమానుషంగా ఒత్తిడి తేవడం, కేవలం ర్యాంకుల కోసం వారిని మానసికంగా వేధించడం... ఇదంతా ఎవరూ కళ్లు చెదిర్చి చూస్తున్నారా?" అని వారు ప్రశ్నించారు.

**ఖమ్మం - మహా:** పదిహేడేళ్ల ఓ అమ్మాయి జీవితాన్ని సమాప్తం చేసుకోవడం కేవలం ఒక కుటుంబం గుండె పగిలే వార్త కాదు, సమాజం కళ్ళు తెరవాల్సిన ఘోర ఘటన. తల్లిదండ్రులు ఆశలతో కళాశాలకు పంపిన కుమార్తె, నిష్ప్రాణంగా తిరిగి రావడం ఎంతటి విషాదం? చదువులు, ర్యాంకులు, ఫీజులు, ఒత్తిడులుఈ అంశాల్లో ఏదో ఒకటి ఆమె ప్రాణాలు తీసినట్టు కనిపిస్తోంది. నందిని మృతితో విద్యా విధానంపై తిరిగి ఆలోచించాల్సిన సమయం వచ్చింది.

### కన్నీటిలో తల్లిదండ్రులు.. ఎవరు సమాధానం చెబుతారు?

"చదువు కోసం మా పిల్లను హాస్టల్‌కు పంపితే... శవమై తిరిగొచ్చింది!" అంటూ నందినిని తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ విలపించారు. ఆమె తండ్రి మాటలు ఎవరికైనా కన్నీళు తెప్పించేమే"ఆమె జీవితాన్ని మేమే సరైన మార్గంలో నడిపించలేకపోయామా? లేక ఈ విద్యా వ్యవస్థే ఆమెను ముంచేసిందా?" కుటుంబసభ్యులు బాధను తట్టుకోలేకపోతున్నారు.

### పరీక్షల ఒత్తిడా? ర్యాంకుల కోసం అణచివేతా?

ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థులపై తీవ్రమైన ఒత్తిడిని చూస్తున్నాం. "టాప్ ర్యాంక్ రావాలి" అనే ఒత్తిడి, "ఫీజు మించిపోయింది" అనే భయం, "తప్పకుండా ఉత్తీర్ణత సాధించాలి" అనే భయం... ఇవన్నీ నందిని మనసును ముంచేసినవా? విద్యార్థులను చదువు పేరుతో మానసికంగా అణగదొక్కుతున్న వ్యవస్థ ఆమెను బలితీసుకున్నదా?

### విద్యా విధానం మారకపోతే మరెన్ని ప్రాణాలు పోతాయో?

ఇలాంటి ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. గతంలోనూ పలువురు విద్యార్థులు పరీక్షల ఒత్తిడి, ఫీజుల భారం వల్ల ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఈ ఘటనలపై సమాజం ఇప్పటికీ మౌనంగానే ఉందా? చదువులో ప్రతిభ ప్రదర్శించేందుకు ఒత్తిడిని సహజంగా చూడాలా? విద్యా సంస్థలు పిల్లల భవిష్యత్తు కోసం అనురాగంతో పనిచేయాలా? లేక కేవలం ర్యాంకుల వేటలో వారి

నందిని మరణం మన విద్యా విధానంలోని లోపాలను మరోసారి బయటపెట్టింది. చదువు పేరుతో పిల్లలను ఒత్తిడికి గురిచేయడం ఆపాలి. తల్లిదండ్రులు తమ ఆశలు పిల్లల భారం కాకుండా చూసుకోవాలి. విద్యా సంస్థలు విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని కూడా సమర్థవంతంగా పరిరక్షించాలి. మరొక నందిని జీవితాన్ని కోల్పోకుండా ఉండాలంటే, ఇకనైనా మారుదాం. చదువు ఓ కలల ప్రపంచాన్ని సృష్టించాలి, ప్రాణాలను హరిస్తున్న మృత్యు ఘంటిక కావాలి కాదు!.

### ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళన

ఈ ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. "ఇది ఒక విద్యార్థి ప్రాణం మాత్రమే కాదు, మొత్తం విద్యార్థి సమాజం భవిష్యత్తుకు ముప్పు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతాం!" అని హెచ్చరించాయి. "నందినికి జరిగిన అన్యాయం మరొక విద్యార్థికి జరగకూడదు. ప్రభుత్వం, కాలేజీ యాజమాన్యాలు బాధ్యత వహించాలి. లేదంటే, ఇది పెద్ద ఉద్యమంగా మారుతుంది!" అని విద్యార్థి సంఘాలు స్పష్టం చేశాయి.



## గురుకుల ఎంట్రన్స్ కు విద్యార్థులు సిద్ధం




**ముదిగొండ ఫిబ్రవరి 21 మహా :** 2024,25 సంవత్సరమునకు ఐదో తరగతి చదివేందుకు నాలుగో తరగతి విద్యార్థిని,విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్ష రాసేందుకు సిద్ధమవుతున్నారు. అందుకు రామ్స్ ట్యూషన్ సెంటర్ విద్యార్థిని విద్యార్థులను సిద్ధం చేస్తుంది.ప్రతి ఏడాది గురుకుల పాఠశాలలో చేరాలంటే,నాలుగో తరగతి చదివే ప్రతి విద్యార్థి,గురుకుల ప్రవేశ పరీక్ష రాసి ఉత్తీర్ణత సాధిస్తేనే,ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు చదువుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది.మండలపరిధిలో పమ్మి గ్రామానికి చెందిన రాయబారపు లక్ష్మణ్ సార్ (టీచర్) తన అన్నయ్య రామారావు పేరుతో రామ్స్ ట్యూషన్ సెంటర్ ను గత 15 ఏళ్ల క్రితం నెలకొల్పారు. ఈట్యూషన్ సెంటర్ ద్వారా నాలుగో తరగతి విద్యార్థిని,విద్యార్థులను ఐదో తరగతి చదివేందుకు టీచర్ లక్ష్మణ్ కఠోర శ్రమ చేసి, ప్రభుత్వ గురుకుల పాఠశాలకు ఎంతోమందిని విద్యార్థులను పంపించారు.ఐదోవ తరగతి చదివే పిల్లలందరికీ ట్యూషన్ లో టీచర్ లక్ష్మణ్ చదువు పట్ల ఉన్న మమకారం,అంకితభావంతో కోచింగ్ ఇస్తూ ఎంతోమంది విద్యార్థిని,విద్యార్థులను తీర్చిదిద్ది గురుకుల పాఠశాలకు గత 15 ఏళ్ల నుండి సుమారు 200 మంది విద్యార్థులను అందించి ట్యూషన్ సెంటర్ టీచర్ లక్ష్మణ్ సఫలీకృతులై,ఈప్రాంత గురుకుల పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల దీవెనలను అందుకుంటున్నారు.అందుక ఈఏడాది కూడా ట్యూషన్ టీచర్ లక్ష్మణ్,పమ్మితోపాటు, సమీప గ్రామాలైన చిరుమర్రి,ముత్తారం,వల్లాపురం, అమ్మపేట,వనంవారికిష్టాపురం గ్రామాల విద్యార్థిని, విద్యార్థులు 8 నెలల నుండి రామ్స్ ట్యూషన్ సెంటర్లో గురుకుల ఎంట్రన్స్ కు కోచింగ్ తీసుకుంటున్నారు.గురుకుల ఎంట్రన్స్ టెస్ట్ ఈనెల 23న ఆదివారం ప్రభుత్వం నిర్వహించనున్నది. ఈప్రవేశ పరీక్ష రాసేందుకు విద్యార్థులు సంసిద్ధంగా ఉన్నారని,100% ఉత్తీర్ణత సాధిస్తారని ట్యూషన్ సెంటర్ టీచర్ లక్ష్మణ్ శుక్రవారం తెలిపారు.

## పట్టుబడిన రేషన్ బియ్యం వేలం

**ఖమ్మం, ఫిబ్రవరి 21, మహా:** ఖమ్మం జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రేషన్ బియ్యం వేలం నిర్వహణకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అక్రమ రేషన్ బియ్యం నిల్వలను గుర్తించి, స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని పారదర్శకంగా వేలం వేయాలని కలెక్టర్ (పౌ.స), ఖమ్మం ఉత్తర్వులు జారీ చేశారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో స్వాధీనం చేసుకున్న 771.969 మెట్రిక్ టన్నుల బియ్యం వేలం వేయనున్నారు. ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్, ఏన్కూరు, వైరా, మధిర, నేలకొండపల్లి, సత్తుపల్లి, కల్లూరు మండలాల్లో గిడ్డంగుల్లో భద్రపరచిన ఈ బియ్యాన్ని ఫిబ్రవరి 22, 2025 మధ్యాహ్నం 11:00 గంటలకు ఖమ్మం జిల్లా పౌర సరఫరాల అధికారి కార్యాలయంలో వేలం వేయనున్నారు.

## ప్రజలను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచిపెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్



**మహా భద్రాచలం:** జీఎస్టీ పేరుతో ప్రజలపై పన్నులు వేసి వారి సంపదను కొల్లగొట్టి కార్పొరేట్లకు దోచి పెట్టే పద్ధతిలో కేంద్ర బడ్జెట్ ఉందని ప్రముఖ ఆర్థిక విశ్లేషకులు డాక్టర్ పాపారావు అన్నారు. ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సిఐటియు పట్టణ కన్వీనర్ ఎం.బి నర్సారెడ్డి అధ్యక్షతన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ముఖ్య వక్తగా ఆయన మాట్లాడుతూ, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సరళీకరణ,ప్రపంచీకరణ, ప్రైవేటీకరణకు ఊతమిచ్చే పద్ధతిలో ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కారణంగా పారిశ్రామిక ఉత్పత్తి సామర్థ్యం తగ్గిపోయిందని, నిరుద్యోగం పెరిగిపోయిందని అన్నారు. దేశవ్యాప్తంగా పేదరికం నిరుద్యోగం అసమానతలు తీవ్రంగా పెరిగాయని అన్నారు. ఈ బడ్జెట్ కొద్దిమంది ఇన్కమ్ టాక్స్ కట్టే వారికి మినహా మిగతా భారత దేశంలో జనాభా మొత్తానికి వ్యతిరేకమైన బడ్జెట్ అని అన్నారు. ఈ బడ్జెట్లో కార్మిక సమస్యలు ఊసే ఎత్తలేదని, రైతులకు కనీస మద్దతు ధర గ్యారెంటీ చేసే చట్టం గురించి చర్చించలేదని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కోట్ల మంది వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టంకు నిధులు కోత విధించడం ఆర్థిక వ్యవస్థ పై ప్రభావం పడుతుందని అన్నారు. ప్రజల కొనుగోలు శక్తి పెరిగినప్పుడే పారిశ్రామిక రంగాలు అభివృద్ధి అవుతాయని అలాకాకుండా కేవలం కార్పొరేట్లకు రాయితీలు ఇస్తే ఉత్పత్తి అభివృద్ధి కాదని అన్నారు. కార్మికులు, రైతులు, పేదలు ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ముందుకు సాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సదస్సులో సిఐటియు జిల్లా అధ్యక్షులు కే. బ్రహ్మాచారి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎలమంచి వంశీకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం స్వామి,ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు నాదెళ్ల లీలావతి, గిరిజన సంఘం పట్టణ కార్యదర్శి కుంజా శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా నాయకులు కోరాడ శ్రీనివాస్, డివైఎఫ్ఐ నాయకులు పి సంతోష్ కుమార్, సిపిఎం సీనియర్ నాయకులు జిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ పాల్గొన్నారు..



# అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తే కఠిన చర్యలు

- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రతి దశలో తోడ్పాటు అందించాలి
- ఇందిరమ్మ ఇండ్లపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి
- ప్రతి మండలంలో ఇసుక డంప్ ఏర్పాటుకు చర్యలు
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి -21: మహా:** ఇందిరమ్మ ఇల్లు మంజూరు విషయంలో అనర్హులకు ఇండ్లు మంజూరు చేస్తుంది కట్టించిన తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ హెచ్చరించారు. అంతేకాకుండా ఇండ్ల నిర్మాణ విషయంలో ప్రతి దశలో లబ్ధిదారుడు పూర్తిస్థాయిలో సహకరించాలని వారు అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇల్లు గృహ నిర్మాణ పథకం (నిర్మాణం)పై ఖమ్మం, పాలేరు, మధిర నియోజకవర్గాల మండల, గ్రామ పంచాయితీ స్థాయి అధికారులతో పాటు మండల ప్రత్యేక అధికారులకు అందించిన శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానంలో అద్భుతమైన మార్పులు తీసుకొని రావచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అర్హులకు ఇళ్లు అందేలా చూడాలని, అలాగే వీటి నిర్మాణంపై ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా మరోసారి వెరిఫై చేయడం జరుగుతుందని అన్నారు.

### అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దు

అనర్హులకు ఇందిరమ్మ ఇండ్లు చేరవద్దని, తప్పులు ఏమైనా జరిగితే ముందుగానే చెప్పాలని, ప్రతి దరఖాస్తును ఎవరు వెరిఫై చేస్తున్నారు వివరాలు పక్కాగా రికార్డులలో ఉంటాయని, అనర్హులను అర్హులుగా చూపి ఇండ్లు మంజూరైనట్లు తేలితే చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జనవరి 26న ప్రతి మండలంలో ఎంపిక చేసిన గ్రామంలో లాంఛనంగా ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించామని అన్నారు. సొంత జాగా ఉండి ఇల్లు లేని వారు, జాగా ఇండ్లు రెండు లేని వారు, ఆర్.సి.సి. రూఫ్ తో ఉన్నవారు వివరాలతో ఎల్1, ఎల్2, ఎల్3 లుగా మూడు జాబితాలపై అధికారులు పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. విడతల వారీగా ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించాలనేదే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అత్యంత పేదలకు, ఇండ్లు లేని, స్వంత స్థలం ఉన్నవారికి మొదటి విడతలో ఇండ్లు అందించడం జరుగుతుందని అన్నారు. ప్రజలతో మాట్లాడే సమయంలో అధికారులు ప్రభుత్వ ఉద్దేశాన్ని తెలియపర్చాలన్నారు. భూమి పూజ నుంచి గృహప్రవేశం వరకు ఇంటి నిర్మాణంలో ప్రతి అడుగులో లబ్ధిదారులకు మనం తోడ్పాటు అందజేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో ఇంటారాక్ట్ అవుతూ, ప్రతి దశ నిర్మాణంలో సామాగ్రి ధరలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణా సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, హౌజింగ్ పిడి శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు



# నీరులేని మట్టిలో కన్నీటి విత్తనం

## కన్నీటి నీళ్లకూ తెరదించుకున్నాడొక రైతు!

- సాగర్ నీరు అందక%ౌ% వ్యవసాయ భూమిలోనే చివరి శ్వాస
- "నాన్న నీళ్ల కోసం చచ్చాడా?" - చిన్నారి ప్రశ్నకు సమాధానం ఎవరు?
- 20 లక్షల ఎక్స్‌గ్రేషియా, పక్కా గృహంతో కుటుంబాన్ని ఆదుకోవాలి: లింగాల కమల్ రాజు డిమాండ్

**చింతకాని, మహా:** కలలకే కాదు.. కన్నీటి నీళ్లకూ తెరదించుకున్నాడొక రైతు...పిడకలు తిన్న పొలం కళ్ల ముందే ఎండిపోతోంది. మట్టిని ప్రేమించిన చేతులు ఆ మట్టినే పట్టుకుని రోదించాయి. విత్తనాన్ని నమ్మిన గుండె ఆశలే రాల్చే చెట్టు ముందు నిలబడి చివరి నిమిషం వరకు ఎదురు చూసింది. కానీ సాగర్ నీటికి తలుపులు తెరవలేదు. ఆ గుండె మాత్రం మూసుకుంది. లచ్చగూడెం రైతు నర్సుల ఎల్లయ్య తన తల్లిలా చూసుకున్న పొలాన్ని ఒడిసిపట్టుకుని నిలబడ్డాడు. ప్రతి రోజు సూర్యుడు గగనతలంలోకి ఎదిగినప్పుడు, తన పంట కొంచెం నీళ్లు నెత్తికొనుకురాకపోతే ఎలా అని ఆందోళన చెందేవాడు. పంచె కొంగను తుడుచుకుంటూ, తన మొక్కలకు నీళ్లు లేక వాడిపోతున్న వైనం చూస్తూ గుండెలను బాదుకున్నాడు. చివరకు, తన కన్నీళ్లే ఆ మొక్కలకు త్రాగించాలనుకున్నాడా? తన ఆత్మనే సాగరంలా వారిపై చల్లాలనుకున్నాడా? పొలంలోకి వెళ్లిన ఆ రోజు%ౌ% మరో రోజు తిరిగిరాలేదని ఊహించలేకపోయారు ఆయన కుటుంబ సభ్యులు.పొలం అంటే పుస్తకం కాదు, లెక్కలు వేసుకునే గణితం కాదు. అది ఒక తల్లి. తను కష్టించి విత్తనాన్ని నాటితే, లాలన చేసి పెంచితేనే సంతృప్తి. కానీ, ఆ తల్లిని కాపాడలేకపోతున్నాడనే బాధ ఎల్లయ్య మనసును మెల్లగా కోస్తూ వెళ్లిపోయింది. "నీకు నీళ్లు తెచ్చిపెట్టలేకపోయాను తల్లీ" అంటూ చివరి విడిచిపోతు మాటలు నేల మో పి, పంట పొలంలోనే శాశ్వత నిద్రలోకి వెళ్లిపో యా డు.

### అందరూ రాలిపోయారు

గ్రామమంతా శోక సముద్రంలో మునిగిపోయింది. కుటుంబం కన్నీటి తడిలో తడిసిపోయింది. కానీ, హామీలు గాలిలో కలిసిపోయాయి. సాగర్ నీటిని తెలంగాణకు అందించలేకపోవడం రైతుల జీవితాలను అంధకారంలోకి నెట్టివేయడం కన్నా గొప్ప వైఫల్యం ఏదైనా ఉందా? ఇక్కడే నీటి కొరత వల్ల ఒక రైతు బలవుత్తుకోవడం ఎంత వాస్తవిక విపత్తు? రైతన్నకు రుణంగా ఉంటామని చెప్పిన ప్రభుత్వాలు, కనీసం అతని మృతికి న్యాయం చేయగలవా?

### 20 లక్షల ఎక్స్‌గ్రేషియా

**మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, బీఆర్ఎస్ నాయకులు కుటుంబాన్ని పరామర్శించారు. "ఇదేం న్యాయం? రైతు చనిపోతే అధికారులకు నిద్ర పట్టడం ఏమిటి?" అని ప్రభుత్వాన్ని నిలదీశారు. "20 లక్షల ఎక్స్‌గ్రేషియా, పక్కా గృహం ఇచ్చి ఆ కుటుంబానికి ప్రభుత్వం నిలబడ్డట్టు చూపించాలి. లేదంటే, ఈ మౌనం రైతాంగాన్ని చీకటిలోకి తోస్తుంది" అని కమల్ రాజు అన్నారు.**

### చిన్న కొడుకు అడిగిన ప్రశ్నకు సమాధానం ఎవరివద్ద?

ఎల్లయ్యకు ఇద్దరు పిల్లలు. చిన్న వాడు ఏడ్చి ఏడ్చి ప్రశ్నించాడు-"నాన్న నీళ్ల కోసం చచ్చాడా?"ఈ ప్రశ్నకు సమాధానం ఎవరు ఇస్తారు?రైతన్న పోరాటం కేవలం ఓ కుటుంబానికే కాదు రైతు జీవితాలకు కాస్త వెలుగు తీసుకురావాలనుకునే అందరికీ. మట్టి తిన్న వారికి, ఆ మట్టిని ప్రేమించిన ప్రతి గుండెకు.

### ఇకనైనా ప్రభుత్వం మేల్కొనాలి

ఎల్లయ్య చనిపోయినా, ఆయన ఆకాంక్ష చావ కూడదు. రైతన్న ఇక చావకూడదు. సాగర్ నీటిని తెలంగాణకు పూర్తిగా అందించాలి. ప్రతి రైతుకు గిట్టుబాటు ధర, పూర్తి భద్రత కల్పించాలి. ఈ మౌనం, ఈ నిర్లక్ష్యం, ఈ నీరసత ఇంకెంత కాలం? ఇకనైనా ప్రభుత్వం మేల్కొని, ఎల్లయ్య మరణం వ్యర్థం కాకుండా, రైతులకు వర్షం కురిపించాలి. అది వాస్తవపు వానయినా, న్యాయానికి నిలబడ్డ హామయినా!

# గణితం, ఆంగ్లం బోధించడానికి ఉద్దీపకం బుక్స్ ఉపయోగించాలి

## ఐటీడీఏపి ఓ రాహుల్



**మహా భద్రాచలం:** గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు ఇంగ్లీష్ మరియు గణితంలో కనీస సామర్థ్యాలలో నైపుణ్యాలు పెంపొందింప చేసి వారి విద్యను బలోపేతం చేయడానికి ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ ను ప్రవేశపెట్టడం జరిగిందని, దానిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులకు అర్థమయ్యేలా ఆచరణలో పెట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు దుమ్ముగూడెం మండలం లోని రామచంద్రుని పేట మరియు రేగుబల్లి-2, ఏ జి హెచ్ ఎస్ ఆశ్రమ పాఠశాలను ఆయన సందర్శించి, ఉద్దీపకం వర్క్ బుక్స్ మరియు వేదిక్ మాథ్స్ సంబంధించిన పాఠ్యాంశాలను విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నది, పిల్లలను అడిగి వారి చేత బోర్డుపై రాయించి ఒక్కొక్క విద్యార్థిని లేపి వర్క్ బుక్ లోని సారాంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న గిరిజన పిల్లలు ఇంగ్లీష్ గణితం చదవడం రాయడంలో వెనుకబడి పోతున్నందున గణితంలో గణిత ప్రాథమిక స్థాయి సంఖ్యల నుండి కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగా హారాలు వాటికి సంబంధించిన కృత్యాలు మరియు చిత్రాలతో విద్యార్థి పాఠశాలల్లో ఆనందంగా ఆహ్లాదంగా నేర్చుకొనుటకు అనుకూలంగా రూపొందించామని, ఇంగ్లీష్ మీడియంలో రూపొందించిన ఉద్దీపకములు విద్యార్థులు సొంతంగా తామంతట తామే వీటిలోని కృత్యాలు బొమ్మల ఆధారంగా చదువుకొని దానిలోని కృత్యాలను చేసే విధంగా రూపొందించడం జరిగిందని, విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలల్లో నేర్చుకున్నదే గాక తదుపరి ఇంటి వద్ద ప్రాక్టీస్ చేసుకోవడానికి అనుగుణంగా ఈ వర్క్ బుక్ ను తయారు చేయడం జరిగిందని, ప్రస్తుతం ఈ పాఠశాలల్లో ఉద్దీపకం వర్క్ బుక్ లోని అంశాలను పిల్లలకు అర్థమయ్యే విధంగా బోధించడం వలన పిల్లలు నైపుణ్యాలు పెంచుకొని వర్క్ బుక్ సంబంధించిన సారాంశాలు చాలావరకు అర్థం చేసుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రుని పేట పాఠశాల హెచ్ఎం బట్టు రాములు , రేగుబల్లి-2 పాఠశాల హెచ్ఎం భారతమ్మ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చెరువు విస్తీరణంపై సర్వే



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా:** నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం చెరువు కబ్జా అవుతుందని.. చెరువు ఏటేటా ఆక్రమణ కు గురవుతుందని మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు భాసిం. ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, బలరాం లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. చెరువు విస్తీరణం పై ఇరిగేషన్-రెవిన్యూ శాఖల అధికారులు పొంతన లేకుండా లెక్కలు చూపుతున్నారని, అసలు ప్రస్తుతం చెరువు విస్తీరణం ఎంత ఉందో తెల్చి మా హద్దులు మాకు ఇవ్వాలని కోరారు. స్పందించిన కలెక్టర్ రెవిన్యూ, ఇరిగేషన్, మత్స్య శాఖ అధికారులు సమన్వయంతో సర్వే చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం మూడు శాఖల అధికారులు సర్వే చేపట్టారు. చెరువు లోకి పడవల ద్వారా వెళ్లి చెరువు ను డిజిటల్ సర్వే ను ప్రారంభించారు. కాగా చెరువు విస్తీరణంలో కొంత ఆక్రమించి చేపల కుంటలు చేపట్టారని...వాటి పై విచారించి స్వాధీనం చేసుకోవాలని పాలకవర్గం కోరటంతో వాటి పై కూడ సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఏడీ జీ.శివప్రసాద్ మాట్లాడారు...కలెక్టర్ ఆదేశాల మేరకు సర్వే చేపట్టాం. కుంటలు చెరువు విస్తీరణంలో ఉన్నట్లు తెలితే వారికి నోటీసులు ఇచ్చి స్వాధీనం చేసుకుంటామని పేర్కొన్నారు. చికెన్ వ్యర్థాలు చెరువులో వదిలినట్లు తెలిస్తే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ నరేష్, సర్వేయర్ మధుమోహన్, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

## ఎంపీ వద్దిరాజు కాశీ విశ్వనాథ స్వామికి పూజలు



**ఖమ్మం, ఫిబ్రవరి 21, మహా:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ లు తమ కుటుంబ సభ్యులు,బంధుమిత్రులతో కలిసి కాశీ విశ్వనాథ స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు.మహా కుంభమేళ సందర్భంగా వారు ప్రయాగరాజ్ (అలహాబాద్)వద్ద త్రివేణి సంగమంలో గురువారం పుణ్య స్నానాలాచరించి దేశ ఆధ్యాత్మిక రాజధాని, మోక్షానికి పుట్టినిల్లు, హిందువులకు పరమ పవిత్రమైన పురాతన కాశీ పట్టణానికి (వారణాసి,బనారస్) చేరుకున్నారు.కాశీ విశ్వనాథ స్వామి వారిని శుక్రవారం ఉదయం వద్దిరాజు కిషన్-శశిరేఖ, వద్దిరాజు దేవేందర్-ఇందిర,వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మీ, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి, గుండాల కృష్ణ (ఆర్జేసీ) -కవిత, గంగుల శారద,గంగుల గీతాదేవి,గంగుల సునీత, గంగుల కమలాకర్ -రజిత,శీలం సత్యనారాయణ-లక్ష్మీ, డాక్టర్ జే.ఏస్.వెంకట్-సునీత,పారా నాగేశ్వర్ రావు -సులోచనారాణి, మహంకాళి భుజంగ రాజశేఖర్ -దేవీ స్వరూపారాణి,చీపిరిశెట్టి శంకర్-అరుణలతలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అలాగే, సంగిశెట్టి పద్మ, మరికల్ పోత సుధీర్ కుమార్,బోరిగం విజయ్,వద్దిరాజు శ్రీనివాస్, వద్దిరాజు నాగరాజు,వద్దిరాజు శివ ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, తోట పుష్పలత, మామిడి స్వర్ణలత,గంగుల శ్రేయా, గంగుల జాహ్నవి,గంగుల హరిహరన్ సాయి తదితరులు కాశీ విశ్వనాథుడిని దర్శించుకున్నారు.వీరంతా విశ్వనాథుడికి ప్రత్యేక చేసి,వేద పండితుల ఆశీర్వచనాలు,తీర్థ ప్రసాదాలు స్వీకరించిన అనంతరం పవిత్ర గంగానదిలో పడవపై కొద్దిసేపు విహరించారు.

## సుప్రీంకోర్టు ప్రజలను సోమరులుగా

# చిత్రీకరించడం దురదృష్టకరం







**ఖమ్మం, ఫిబ్రవరి 21, మహా:** సుప్రీంకోర్టు ఉచితాలపై చేసిన వ్యాఖ్యలను తప్పు పట్టారు.సుప్రీంకోర్టు ప్రజలకు సోమరులుగా చిత్రీకరించడాన్ని కె సూర్యం. టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. డి శ్రీనివాసరావు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తీవ్రంగా వ్యతిరేకించారు . శుక్రవారం తెలంగాణ ప్రగతిశీల హమాలీ %డ% మిల్ వర్కర్స్ యూనియన్ నాలుగవ రాష్ట్ర మహాసభల రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రంలో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభానికి ముందు రామ నర్సయ్య విజ్ఞాన కేంద్రం నుండి మున్సిపల్ కార్పొరేషన్ మీదుగా సరిత సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సుత్తి కొడవలి గుర్తుగా ఉన్న అరుణ పతాకాన్ని సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి వెంకటేష్ ఆవిష్కరించి మహాసభలను ప్రారంభించారు. ఈ రాష్ట్ర సభలకు సంఘం అధ్యక్షులు సి వెంకటేష్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తులుగా:- కే సూర్యం టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , డి శ్రీనివాసరావు తెలంగాణ ప్రగతిశీల హమాలీ%డ% మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. వక్తలుగా:- టి యు సి ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి రామయ్య, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు ఆవుల అశోక్, యాకుబ్ షావలి, ఎస్ కిరణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. కె సూర్యం. టి యు సి ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డి శ్రీనివాసరావు తెలంగాణ ప్రగతిశీల హమాలీ %డ% మిల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నరేంద్ర మోడీ బడా బాబుల కోసం పనిచేయడం మాని బస్తాలు మోసే హమాలీ కార్మికుల గురించి ఆలోచించి సమగ్ర చట్టాన్ని రూపొందించాలని అన్నారు. కోటానుకోట్ల సంపద కొంతమంది సంపన్న వర్గాల చేతుల్లో చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఏ వెంకన్న జక్కుల యాకయ్య గొల్ల సీతారాములు ఎం నరసింహులు ఎన్ శ్రీనివాసులు ఏ అంజనేయులు కే లక్ష్మణ్ కే శ్రీనివాస్ కే పుల్లారావు బొమ్మకంటి రమేష్ నవీబాయి గోపాల్ సంఘుపాగు లూథర్ జగన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా

**ఖమ్మం సిటి, ఫిబ్రవరి 21, మహా:** కొణిజర్ల పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన హెడ్ కానిస్టేబుల్ ఈ. లోకేశ్, అదేవిధంగా అనారోగ్యంతో మరణించినఏఆర్ కానిస్టేబుల్ ఐ.బాలరాజు కుటుంబ సభ్యులకు ఒక్కొక్క కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్సిగ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.



## మిర్చి క్వింటాకు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి ప్రభుత్వం కొనుగోలు



**ఖమ్మం, ఫిబ్రవరి 21, మహా:** ఖమ్మం లో మిర్చి బోర్డు ఏర్పాటు చేయాలి,కింటాకు రూ 25 వేల మద్దతు ధర నిర్ణయించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కొనుగోలు చేయాలి అని డిమాండ్స్ సాధన కోసం ఐక్య రైతు ఉద్యమం నిర్వహించాలని శు క్రవారం ఖమ్మం సుందరయ్య భవన్ లో జరిగిన రైతు సంఘాల ప్రతినిధులు సంయుక్త సమావేశం తీర్మానించింది. తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, అఖిల భారత ఐక్య రైతు సంఘం, అఖిల భారత రైతు కూలీ సంఘం, బిఆర్ఎస్ అనుబంధ రైతు సంఘం ప్రతినిధులు సంయుక్త సమావేశం మాది నేని రమేష్ అధ్యక్షతన జరిగింది. సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండ పాటి రమేష్, అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి అవుల వెంకటేశ్వరరావు, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, బిఆర్ఎస్ రైతు సంఘం జిల్లా నాయకులు మంకెన రమేష్ మాట్లాడుతూ మిర్చి ధర రూ 25 వేల రూపాయలు నుంచి రూ 13 వేల రూపాయలుకి పడిపోయి మిర్చి సాగు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు.

## వైరాలో క్షుద్రపూజల కలకలం

**వైరా, ఫిబ్రవరి 21, మహా:** వైరా మున్సిపాలిటీ ఇందిరమ్మ కాలనీ సమీపంలో పంట చేనులో క్షుద్ర పూజలు నిర్వహించడంతో రైతులు, స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి చీకటిలో పూజలు చేసి, పూజా సామగ్రిని భూమిలో పాతిపెట్టిన ఘటన కలకలం రేపుతోంది. ఈ దృశ్యాన్ని గమనించిన రైతులు పోలీసులకు సమాచారం అందించగా, వారు సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ ప్రారం భించారు.

## అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన మండల కాంగ్రెస్ నాయకులు

**మధిర ఫిబ్రవరి 21 మహా:** మండల పరిధిలోని అన్నప్రాసన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు వంగవీడు గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు రాంబాబు రమాదేవి దంపతుల గారాల పట్టి చిరంజీవి మాళవిక అన్నప్రాసన కార్యక్రమానికి హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ ఏఎంసి వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు ఏఎంసీ డైరెక్టర్లు అద్దంకి రవికుమార్ బానావత్ రమణా నాయక్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు దుంప వెంకటేశ్వర రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు ఆత్మ కమిటీ డైరెక్టర్లు లు అల్లాడి గోపాలరావు ఆదిమూలం శ్రీనివాసరావు ఓబుల లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు బండారు నరసింహారావు చెరుకూరి సురేష్ దర్శి కృష్ణ లాలు గోపి మైలవరపు చక్రి తదితరులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించినారు.

# చిరకాల స్వప్నం సాకారం

**వైరా,ఫిబ్రవరి 21, మహా:** వైరా ప్రజలకు జీవనాధారం! అత్యాధునిక వైద్యం అందించేందుకు 100 పడకల హాస్పిటల్ నిర్మాణం ఊపందుకుంది! వైరా నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక సాకారం కావడానికి సమయం ఆసన్నమైంది! ప్రభుత్వ ఆసుపత్రి లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు త్వరలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. 100 పడకల హాస్పిటల్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే వైరా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతాయి. హాస్పిటల్ నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సమీక్షలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రజలకు త్వరగా వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో హాస్పిటల్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. వైరా నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్న లక్ష్యంతో 100 పడకల హాస్పిటల్ పనులు ప్రారంభమయ్యాయి. ఇప్పటికే నిర్మాణం మూడింట రెండు వంతుల వరకు పూర్తయింది. ఇవే వేగంగా పూర్తవుతే, సమీప గ్రామాలకు కూడా మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే, వైరా ప్రజలు ఇక ఖమ్మం, హైదరాబాద్ వెళ్లాల్సిన అవసరం ఉండదు. ప్రపంచస్థాయి వైద్య సేవలు స్థానికంగా లభించనున్నాయి. హాస్పిటల్ పనులను సమీక్షించిన ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, అధికారులతో ప్రత్యేకంగా చర్చించారు. "ప్రజలకు అధునాతన వైద్య సదుపాయాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం. హాస్పిటల్ నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదు" అని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, కొణిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే నారాయణరావు, పమ్మి అశోక్, మట్టూరి కృష్ణారావు, ధరావత్ శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. 100 పడకల హాస్పిటల్ పూర్తయితే వైరా ప్రజలకు గొప్ప ఊరట లభించనుంది. ఈ ఆసుపత్రి ద్వారా జనరల్ మెడిసిన్, గైనకాలజీ, పీడియాట్రిక్, ఆర్థోపెడిక్, కార్డియాలజీ వంటి విభాగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రభుత్వ వైద్య సేవలు మెరుగుపడటంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బరువు తగ్గించుకోగలిగే అవకాశముంది.

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా:** బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్ రెడ్డి ని గెలిపించాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ సూచించారు. మండల కేంద్రంలో శుక్రవారం ప్రచార కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలు తో అధికారంలోకి వచ్చి వాటిని విస్మరించిందని అన్నారు. గత బీఆర్ఎస్ విధానాలనే కాంగ్రెస్ అవలింభిస్తుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తెందుకు బీజేపీ కి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు భువనాసి దుర్గారావు, సూరేపల్లి జ్ఞానరత్నం, గెల్లా సాయి, కోండ హర్ష, కళ్యాణం నాగేశ్వరరావు. తోగాటి నాగాచారీ, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఒకరికి ఇకరు ప్రతి రూపంగా...

### నేడు కవలల దినోత్సవం సందర్భంగా..

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా:** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గోపి ఉపేందర్-నాగలక్ష్మి దంపతులకు వర్షిణీ-హర్షిణీ కవల పిల్లలు ఉన్నారు. వీరి వయుస్సు 11 సంవత్సరాలు...వీరు ఒకరికి ఒకరు ప్రతిరూపంగా కనిపిస్తారు. ఒకరిని వదిలి..ఇంకోకరు ఉండలేరు... అభిప్రాయాలు, ఇష్టాలు, అభిరుచులు అన్నీ ఒకే తీరుగా ఉంటాయి. ఒకరంటే ఒకరు ఆవాజ్యమైన ప్రేమ కనపరిచే వీరిద్దరు చదువులో కూడ పోటీ పడి చదువుతారు...అలాగే చదివి గురుకుల పాఠశాల లోనే సీటు సాధించారు. ప్రస్తుతం నేలకొండపల్లి గురుకుల బాలికల పాఠశాలలో ఆరో తరగతి చదువుతున్నారు.



## మంచినీటి సమస్యను తీర్చే టోల్ ఫ్రీ నంబర్

**కొత్తగూడెం , ఫిబ్రవరి 21 మహా :** త్రాగునీరు రాకపోయినా, పైప్ లీకేజీ ఉన్న ఫోన్ చేయడం ద్వారా సమస్యను పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న వేసవిలో త్రాగునీటి సమస్యల పరిష్కారానికి అయినా మంచినీటి సమస్య తలెత్తి అధికారులు నిర్లక్ష్యం వహించినా , అధికారులకు తెలియక నీళ్లు రాకపోయినా ప్రజలు ఇబ్బంది పడవద్దని ఐ డి ఓ సి కార్యాలయంలో ప్రత్యేకంగా 08744241950 ద్వారా ఫిర్యాదులు స్వీకరించి తక్షణమే వాటి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. ఫోన్ కాల్ ద్వారా వచ్చే ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఈ ఈ తిరుమలేష్ ను ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ 18005994007 నెంబర్ కు కూడా ఫిర్యాదు చేయొచ్చని ఆయన తెలిపారు. ఏదైనా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడితేస్థానిక అధికారుల చుట్టూ తిరగాల్సిన పని లేకుండా టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేయవచ్చు అని అన్నారు.





# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బందీ ఏర్పాట్లు

- ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం..
- పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫర
- పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్
- బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, ఫిబ్రవరి- 21: మహా:** జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.

### 24 పోలింగ్ కేంద్రాలు సిద్ధం

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కండి

**ఖమ్మం, ఫిబ్రవరి 21,మహా:** దివంగత కమ్యూనిస్టు నేత పువ్వాడ ఉదయ్ కుమార్ ఆశయ సాధనకు పునరంకితం కావాలని సిపిఐ జాతీయ సమితి - సభ్యులు బాగం హేమంతరావు పిలుపునిచ్చారు. తుదిశ్వాస వరకు కమ్యూనిస్టుగా సమాజ మార్పు కోసం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహోనీయుడు పువ్వాడ ఉదయ్కుమార్ అని ఆయన తెలిపారు. పువ్వాడ ఉదయ్కుమార్ 19వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మమత ఆసుపత్రిలోని ఉదయ్ ఘాట్లో స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ -విద్యార్థి దశ నుంచి వామపక్ష భావజాలంతో ఉదయ్కుమార్ పనిచేశారని ఖమ్మం నగరంలో పేదల నివాస స్థలాల కోసం ఆయన



సాగించిన పోరాటం అజరామరమన్నారు. నిర్బంధాలకు సైతం వెనకాడకుండా వేలాది మంది నిరుపేదల గూడు కోసం అనేక పోరాటాలకు నేతృత్వం -వహించారన్నారు. సజామం పట్ల అవగాహన కలిగి అభ్యుదయ భావజాలంతో పనిచేసిన ఉదయ్కుమార్ ధన్యుడన్నారు. సమాజాన్ని పాలక -వర్గాలు మతం, కులం పేర విభజన చేయాలని చూస్తున్నాయని ఇటువంటి పరిస్థితులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఏ ఆశయ సాధన కోసం ఉదయ్కుమార్ తుదిశ్వాస వరకు పనిచేశారో ఆ ఆశయ సాధనతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, హవేలీ కార్యదర్శి ఏనుగు గాంధీ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు పోటు పూర్ణ, సిపిఐ కార్యాలయ కార్యదర్శి కె. శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మీ స్పందనకు అభివందనం

**ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 21, మహా:** కుమ్మరుల సమస్య పట్ల ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సానుకూలంగా స్పందించారు. కొన్నేళ్లుగా ఇల్లందు క్రాస్ రోడ్డులో కుండలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమను ట్రాఫిక్ కు విఘాతం కలుగుతుందనే పేరుతో గత పదిరోజుల క్రితం టీడీపీ ఆఫీసు సమీపంలోని వెజ్ అండ్ నాన్ వెజ్ సమీకృత మార్కెట్ కి తరలించారని కానీ అక్కడ వ్యాపారం సరిగ్గా సాగటం లేదని, ఇదే జీవనంగా బతుకుతున్న తమను ఆదుకోవాలని కోరుతూ శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ తరుపున పద్మశ్రీ వనజీవి రామయ్య ఆధ్వర్యంలో ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్యను శుక్రవారం కలిశారు. ఈ సందర్భంగా స్పందించిన కమిషనర్ పటేల్ స్టేడియంకు అనుకుని ప్రస్తుతం శిథిలావస్థలో ఉన్న రైతు మార్కెట్ దగ్గర స్థలంలో కుండలు అమ్ముకోడానికి అనుమతి ఇస్తామని హామీ ఇచ్చారు. అక్కడ వారి వ్యాపారం నిర్వహించుకోవచ్చని సూచించారు. దీంతో కుమ్మరులు హర్షం వ్యక్తం చేస్తూ తమ సమస్యకు వెంటనే పరిష్కారం చూపిన కమిషనర్ కు 'అభి'వందనం తెలిపారు. ఈ కార్యక్రమంలో శాలివాహన వెల్ఫేర్ ట్రస్ట్ బాధ్యులు తిగుళ్ల వెంకటరమణ, కానుగుల రాధాకృష్ణ, నాంపల్లి పాపారావు, ఖమ్మంపాటి రమేష్, కోళ్లూరి పరుశురాములు, దరిపల్లి కిరణ్, చేతరాజుపల్లి చంద్రశేఖర్, కొత్తపల్లి సరవయ్య, ప్రకాశ్ నగర్ కు చెందిన కుమ్మరులు పాల్గొన్నారు.



## కొరకట్ పాడులో వైద్య శిబిరం

**చర్ల, ఫిబ్రవరి 21,మహా:** మండలం లోని మారుమూల అటవీప్రాంత గ్రామం కొరకట్ పాడులో వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో శనివా రం వైద్యశిబిరం నిర్వహించారు. డాక్టర్ ఏ పరమేష్ 97 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేసారు. వేసవి సమీపిస్తున్నందున అటవీ ఉత్పత్తుల సేకరణలో ఎండ తీవ్రత తగల కుండా జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. కార్యక్రమంలో వనవాసీ ప్రఖండ ప్రముఖ్ గొంది శోభన్‌బాబు, ఇర్ప రాజు, ఇర్ప రమేష్, బండారి జగదీష్ పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**పెనుబల్లి, ఫిబ్రవరి-21:మహా:** స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ శుక్రవారం పెనుబల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాన్ని అదనపు కలెక్టర్ తనిఖీ చేసి యూరియా స్టాక్ పరిశీలించారు. ఈ- పాస్ యంత్రాల ద్వారా పారదర్శకంగా యూరియా విక్రయం జరగాలని అన్నారు. ప్రతి మండలంలో యూరియా స్టాక్ ను రైతులకు అందుబాటులో పెట్టామని, ఎక్కడా కొరత లేదని అదనపు కలెక్టర్ తెలిపారు.



## ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం



**కారేపల్లి, మహా:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో కార్పొరేట్ రాజకీయం నడుస్తుందని తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గోపగాని శంకర్‌రావు విమర్శించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలో పన్నాల గోపాల్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ శుక్రవారం కారేపల్లి మండలంలోని పాఠశాలలో టీజేఎస్ ప్రచారం నిర్వహించింది. ఈసందర్భంగా గోపగాని శంకర్‌రావు మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి రాజకీయాలను కలుషితం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పదవుల కొనుగోలు చేసే ప్రయత్నాన్ని ఉపాధ్యాయ ఓటర్లు తిప్పికొట్టాలని కోరారు. తెలంగాణ నియంత పాలన నుండి విముక్తి పొంది స్వేఛావాయువులు పీల్చుకుంటుందన్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వానిక ధ్కెర్యంగా చెప్పగలిగే విధంగా పాలన సాగుతుందని కితాబునిచ్చారు. ఉచితాలు దుర్వినియోగం అవుతున్నాయని దానికి ఉచిత ఆర్టీసీ పథకం నిదర్శనమన్నారు. ఉచిత ప్రయాణం విద్యార్థినులు, సీనియర్ సిటిజన్లకు మాత్రమే ఉండాలనే అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ప్రజలను మభ్యపుచ్చుతున్న కేంద్రరాష్ట్ర పాలకులు

**కారేపల్లి, మహా:** ప్రజలను మభ్యపుచ్చుడు ఉద్రేక మాటలతో కేంద్రరాష్ట్ర పాలకులు కాలం వెళ్లదీస్తున్నారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరరావు, మండలకార్యదర్శి కే.నరేంద్ర విమర్శించారు. శుక్రవారం మాధారంలో అమరజీవి భాగం రామనర్సయ్య 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కేంద్ర బడ్జెట్‌లో తీరని అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రం ఇద్దరు మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఇస్తానన్నా ఐటీఐఆర్, బయ్యారం ఉక్కు పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హెూదా వంటి వాటి ప్రస్తావన లేక పోవటం సిగ్గుచేటన్నారు. అమెరికా ట్రంపు ప్రభుత్వం భారత పౌరులను బేడీలతో దేశానికి తిప్పి పంపటం, భారత పై దిగుమతి సుంకాలు పెంచటం వంచి చర్యలు తన ఎదుటే జరుగుతున్న మోడీ ఖండిరచకపోవటంతో ప్రపంచంలో భారత ప్రతిష్ట పలుచన్కెందన్నారు.

## గౌతం హైస్కూల్ విద్యార్థినికి జిల్లాలో ప్రథమ బహుమతి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా:** ఇండియన్ బ్రిల్లియంట్ ఒలింపియాడ్ (ఐబిఓ) తెలంగాణ, నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన విభాగంలో ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని గౌతం హైస్కూల్ విద్యార్థిని గండు ప్రణవి తన అసాధారణ ప్రతిభను కనబరిచింది. 5వ తరగతికి చెందిన ప్రణవి, ఈ పోటీలో జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతిని గెలుచుకుని అందరికీ గర్వకారణంగా నిలిచింది. ఈ విభాగంలో ఖమ్మం జిల్లా నలుమూలల నుండి సుమారు 520 మంది విద్యార్థులు పాల్గొనగా, అందరిలోను ప్రణవి తన అపూర్వ సృజనాత్మకతను ప్రదర్శించి విజేతగా నిలిచింది. ఐబిఓ నిర్వహకుల ప్రకారం, మార్చి 6న హైదరాబాద్‌లోని త్యాగరాయ గాణసభ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించే బహుమతి ప్రదానోత్సవంలో విజేతలకు అవార్డులు అందజేయనున్నారు. ఈ సందర్భంగా గౌతమి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కనపర్తి కోటేశ్వరరావు, గౌతం హైస్కూల్ యాజమాన్యం ప్రణవిని ప్రత్యేకంగా అభినందించి, గౌరవ సూచక జ్ఞాపికను అందజేశారు ఈ కార్యక్రమంలో గౌతమ్ హైస్కూల్ ప్రిన్సిపాల్ కనపర్తి నాగేశ్వరరావు, వైస్ ప్రిన్సిపాల్ చక్రి, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, అనిత, పద్మ, శ్రావణ్ మొదలగువారు పాల్గొన్నారు.

## తెలంగాణ జన సమితి ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా షేక్ సర్దార్ హుస్సేన్

### కార్యదర్శులుగా భట్టు రాజేంద్ర నాయక్ లు ఏకగ్రీవంగా ఎన్నిక



**బోనకల్, ఫిబ్రవరి 21, మహా:** తెలంగాణ తెలంగాణ జన సమితి పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షలుగా మండల పరిధిలోని ఆల్లపాడు గ్రామానికి చెందిన షేక్ సర్దార్ హుస్సేన్ జిల్లా కార్యదర్శిగా భట్టు రాజేంద్ర నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్ రావు సమక్షములో ఖానాపురం హవేలి నూర్ రెసిడెన్సిలో జరిగిన జిల్లా జనరల్ బాడీ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎనుకున్నారు.వీరితో పాటు తెలంగాణ జనసమితి పార్టీ నిర్మాణంలో భాగంగా ఈ సమావేశంలో పార్టీ మండల, డివిజన్, అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఖమ్మం నగర అధ్యక్షులుగా బెల్లంకొండ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా షేక్ మహ్మద్ పాషా లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## కూసుమంచి మండలంలో రేట్ బుక్ డే నిర్వహణ..

**కూసుమంచి, ఫిబ్రవరి 21,మహా:** సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో రెడ్ బుక్ డే ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ...ప్రపంచ కార్మికులారా ఏకం కావాలి అని చెప్పేసి పిలుపునిచ్చినటువంటి కార్ల్ మార్క్స్ 1848 సంవత్సరం ఫిబ్రవరి 21న ప్రపంచం మానవాళికి కమ్యూనిస్టు మేనిఫెస్టోని అందించిన రోజు, అందుకే మేనిఫెస్టో వచ్చిన కొన్ని సంవత్సరాలకి 16 దేశాలలో రాజ్యాధికారాన్ని సాధించిందని, ఆ మేనిఫెస్టో క్రిస్టియన్ బైబిల్ కన్నా, ఎక్కువ ప్రతులు ప్రజలు చదువు చదవగలిగారు కాబట్టి ఫిబ్రవరి 21 న ఈ రెడ్బుక్ డే ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

# ఇసుక తోలకాలకు అనుమతి ఇవ్వాలి




**చర్ల, మహా:** స్థానికులకు ఇసుకరీచ్ ల నుండి ఇసుక తోలుకునే అనుమతులు ఇవ్వాలని. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు, భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో అడ్డగర్ల తాతాజీ అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ప్రభుత్వం స్థానిక అవసరాల కోసం ఇసుక రీచ్ ల వద్ద నుంచి ట్రాక్టర్లు ద్వారా ఇసుక తీసుకెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని గతంలో స్థానిక అవసరాలను దృష్టిలో పెట్టుకొని అనుమతి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని ఇసుక కొరత సృష్టించవద్దని ఇసుక రీచ్ ల నుండి హైదరాబాద్ తదితర ప్రాంతాలకు అనుమతి ఇచ్చినట్లుగానే స్థానికులకు కూడా ఇసుక రీచ్ ల వద్దనుండి ఇసుక అనుమతి ఇవ్వాలని ఇసుక కొరత కారణంగా చేతివృత్తుల వారు భావన నిర్మాణ కార్మికులు తాపీ మేస్త్రులు రాడ్ బెండింగ్ పెయింటింగ్ ఎలక్ట్రీషియన్ పంపింగ్ తదితర కార్మికులు ఉపాధి పని లేకుండా పోయిందని ఇబ్బందులు పడుతున్నారని ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుక అనుమతి ఇవ్వాలని కల్లూరి అన్నారు. సొంత ఇల్లు కట్టుకునే వారి కలగానే మిగిలిన పరిస్థితులు కనబడుతున్నాయని ఈ పరిస్థితులు పోవాలన్నారు. మిర్చి కల్లాలకు రైతులకు ఇసుకను ఉచితంగా తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్థానిక అవసరాల కోసం ట్రాక్టర్లలో ఇసుకను తీసుకువెళ్లేందుకు అనుమతి ఇవ్వాలని సీనరేజ్ ట్రాన్స్పోర్ట్ వారి వారి అవసరాలను బట్టి చెల్లించి తీసుకువెళ్తారని స్థానిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తోలుకొనుటకు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నూప పోతయ్య, మండల కార్యవర్గ సభ్యులు పాల్వంచ రామారావు, నూప తిరుపతిరావు, నాని పెళ్లి భద్రం, పోడియం ఆదిలక్ష్మి, కోడి రెక్కల రాజారావు, ఉప్పులూరి నాగరాజు ,తోట శ్రీనివాస్ ,కానిది శ్రీనివాస్ మడకం శ్రీనివాస్, తాటి శ్రీనివాస్, కట్టం నాగేశ్వరరావు, ఎర్రం వెంకట్రావు, మల్లం నాగేశ్వరరావు, కారం వెంకటేశ్వరరావు ,తెల్లం రామ్మూర్తి, కట్ట ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## వారబంధీ నీటి సరఫరాను సద్వినియోగం చేసుకోవాలి

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 21 మహా:** రైతులు వారబంధీ విధానం నీటి సరఫరా ను సద్వినియోగం "చేసుకోవాలని నేలకొండపల్లి తహశీల్దార్ జె. మాణిక్య రావు సూచించారు. మండల కేంద్రంలోని రైతు వేదిక లో శుక్రవారం రైతులకు అవగాహన సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... సాగు నీటికి ప్రభుత్వం వారబంధీ విధానం ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం నీటి సరఫరా జరుగుతుందని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయాధికారి యం.రాధ. ట్రాన్స్కో ఏఈ కె.రామారావు, మండల రెవిన్యూ ఇన్సెపెక్టర్ ఆలస్యం తదితరులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలపై కదం తొక్కండి

**నెలకొండపల్లి ఫిబ్రవరి 21 మహా:** రాష్ట్రంలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, దళితులపై దాడులను అరికట్టాలని, దళిత వాడలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న ఖమ్మం నాయుడుపేట చౌరస్తా లోని రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో జరిగే కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) పాలేరు డివిజన్ స్థాయి సదస్సును జయప్రదం చేయాలని కెవిపిఎస్ నాయకులు బండి రమేష్ పిలుపునిచ్చారు. సదస్సు జయప్రదం కోరుతూ గురువారం రాత్రి మండలంలోని బోదులబండ గ్రామంలో ఎస్సీ కాలనీలో చేపట్టిన ప్రచార యాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది.